

3

# అల్లుడే హంతకుడు!

TELTEL/2022/83842

PRABHATA GAMANAM

# ప్రభాత గమనం

తెలుగు దినపత్రిక

ఆదివారం 22, మార్చి 2026 | వరంగల్ | సంపుటి :04 | సంచిక :186 | పేజీలు :4 | వెల. 3/-





- ప్రస్తుత బడ్జెట్లో నిధులు కేటాయించినా.. అమలు జరిగేనా ?
- దరఖాస్తు చేసి పది నెలలైనా అమలు చేయని రాష్ట్ర ప్రభుత్వం
- స్వయం ఉపాధి లభిస్తుందని ఆశించిన నిరుద్యోగులకు మొండి చేయి
- పథకం అమలుపై స్పష్టతనివ్వని ప్రభుత్వం
- దరఖాస్తుదారుల ఎదురుచూపులు
- రాజీవ్ యువ వికాసం అమలు జరిగేనా లేక కనుమరుగయ్యేనా?

2

## రాజీవ్ యువ వికాసం అమలుపై

# నీలి నీడలు..!



యువత స్వయం ఉపాధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం అమలుపై నీలి నీడలు కమ్ముకున్నాయి. ఈ పథకం కోసం దరఖాస్తులు సమర్పించి పది నెలలు పూర్తవుతున్న ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో రాయితీ రుణాలతో స్వయం ఉపాధి పొందుదాం అనుకున్నా యువత ఆశలు ఆవిరవుతున్నాయి. వాస్తవానికి జూన్ రెండవ తేదీన రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాయితీ రుణాల మంజూరు పత్రాలు పంపిణీ చేయాల్సి ఉండగా ఆఖరి క్షణంలో ప్రభుత్వం ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. రాయితీ లోన్ల పంపిణీపై సందిగ్ధత నెలకొనడంతో దరఖాస్తుదారులు ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్నారు. ఈ విషయంలో సంబంధిత శాఖల అధికారులు సైతం పొంతన లేని సమాధానాలు ఇస్తుండడంతో దరఖాస్తుదారులు అయోమయానికి గురవుతున్నారు...

— హైదరాబాద్, ప్రభాత గమనం



3

## ఆరు గ్యారెంటీల అమలుకు

# అసెంబ్లీలో ప్రైవేట్ బిల్లు

- గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పించాలి
- అభయహస్తం ఫైల్ ఏమైందో చెప్పాలి
- ప్రజల హక్కుల కోసం పోరాడుతాం

: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పించడమే లక్ష్యంగా ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ సరికొత్త వ్యూహాన్ని ప్రకటించింది. వచ్చే శుక్రవారం అసెంబ్లీలో ఈ గ్యారెంటీలకు చట్టపరమైన రక్షణ కోరుతూ 'ప్రైవేట్ మెంబర్ బిల్లు'ను ప్రవేశపెట్టనున్నట్లు బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు. శనివారం తెలంగాణ భవన్ లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.

## ఆగమశాస్త్రానుసారం

# భద్రాద్రి ఆలయం అభివృద్ధి



2

- ఆలయ సహజత్వానికి భంగం కలగకుండా పనులు జరగాలి
- 2027 మార్చి నాటికి తొలి దశ పూర్తి కావాలి
- మంత్రులు, అధికారులతో సీఎం ఉన్నత స్థాయి సమీక్ష

భద్రాచలం శ్రీ సీతారామచంద్రమూర్తి ఆలయ అభివృద్ధి పనులను ఆలయ సహజత్వానికి భంగం కలగకుండా, పూ ర్తిగా ఆగమశాస్త్రానుసారం పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మొదటి దశ పనులను 2027 మార్చి చివరి నాటికి పూర్తి చేసేలా పక్కా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. శనివారం జూబ్లీహి ల్స్ లోని తన క్యాంపు కార్యాలయంలో భద్రాద్రి ఆలయ అభివృద్ధిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖలతో కలిసి సీఎం సమీక్ష నిర్వహించారు. — హైదరాబాద్ ప్రభాత గమనం



- ప్రస్తుత బడ్జెట్లో నిధులు కేటాయించిన అమలు జరిగేనా
- ఈ పథకానికి దరఖాస్తు చేసి పది నెలలైనా అమలు చేయని రాష్ట్ర ప్రభుత్వం
- స్వయం ఉపాధి లభిస్తుందని ఆశించిన నిరుద్యోగులకు మొండి చేయి
- పథకం అమలుపై స్పష్టత ఇవ్వని ప్రభుత్వం
- దరఖాస్తుదారులకు తప్పని ఎదురుచూపులు
- రాజీవ్ యువ వికాసం అమలు జరిగేనా లేక కనుమరుగయ్యేనా?

## రాజీవ్ యువ వికాసం అమలుపై

# నీలి నీడలు..!

**హైదరాబాద్ మార్చి 21(ప్రభాత గమనం):**

యువత స్వయం ఉపాధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం అమలుపై నీలి నీడలు కమ్ముకున్నాయి. ఈ పథకం కోసం దరఖాస్తులు సమర్పించి పది నెలలు పూర్తవుతున్న ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో రాయితీ రుణాలతో స్వయం ఉపాధి పొందుదాం అనుకున్నా యువత ఆశలు ఆవిరవుతున్నాయి. వాస్తవానికి జూన్ రెండవ తేదీన రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాయితీ రుణాల మంజూరు పత్రాలు పంపిణీ చేయాల్సి ఉండగా ఆఖరి క్షణంలో ప్రభుత్వం ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. రాయితీ లోన్ల పంపిణీపై సందిగ్ధత నెలకొనడంతో దరఖాస్తుదారులు ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్నారు. ఈ విషయంలో సంబంధిత శాఖల అధికారులు సైతం పొంతన లేని సమాధానాలు ఇస్తుండడంతో దరఖాస్తుదారులు అయోమయానికి గురవుతున్నారు...

### - పరిశీలన పూర్తయింది.. మంజూరే మిగిలింది...

రాజు యువ వికాసం పథకానికి మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ,బీసీ,ఈబీసీ మైనారిటీ సామాజిక వర్గాల నుంచి అధిక మొత్తంలో దరఖాస్తులు వచ్చాయి. ప్రభుత్వం రూ. 50 వేల నుంచి రూ. 4 లక్షల వరకు రాయితీ రుణాల మంజూరుకు ప్రణాళికలను రూపొందించడంతో చాలామంది మూడు లక్షల నుంచి 4 లక్షల యూనిట్లకే ప్రాధాన్యత ఇచ్చారు. అయితే గతంలోనే దరఖాస్తులను ఆయా పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించారు. ఆఖరికి దరఖాస్తుదారుల సిబిల్ స్కోర్, రుణబకాయిలను వెరిఫై చేసి ఇచ్చిన రిపోర్టులో స్థానిక ఎమ్మెల్యేలు సూచించిన లబ్ధిదారుల జాబితాల ఆధారంగా మండల, జిల్లా స్థాయి కమిటీలు లబ్ధిదారుల ఎంపికలు చేశారు. అయితే ప్రభుత్వం నుంచి తాత్కాలికంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను నిలిపివేయాలని జిల్లా అధికారులకు అప్పట్లో ఆదేశాలు వచ్చినట్లు తెలుస్తోంది. దీంతో తదుపరి ప్రభుత్వ ఆదేశాలు వచ్చేవరకు ఈ పథకానికి సంబంధించిన లబ్ధిదారుల ఎంపికకు సంబంధించిన వివరాలు గోప్యంగా ఉంచాలని ఆదేశించినట్లు సమాచారం...

### - గత దరఖాస్తులకు మోక్షం ఏది...

గతంలో ఎస్సీ ఎస్టీ బీసీ వివిధ మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా ఎంప్లాయిమెంట్ పథకాలకు జిల్లాలో వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. అందులో చాలామందికి లోన్లు మంజూరైన ఆర్థిక శాఖలో పెండింగ్ కారణంగా డబ్బులు వారి అకౌంట్లో జమకాలేదు. అలా అని రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు వారికి అనుమతి ఇవ్వలేదు. దీంతో అటు పాత లోన్లు అందక ఇటు కొత్త పథకం అయినా రాజీవ్ యువ వికాసానికి అర్హులు కాక పోవడంతో వారు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. మరి రాజీవ్ యువ వికాసం పథకం ఎప్పుడు ప్రారంభిస్తారో వేచి చూడాలి.

### - ప్రస్తుత బడ్జెట్లో కేటాయింపు...

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో ఆర్థిక మంత్రి బడ్జెట్లో రాజీవ్ యువ వికాసానికి వేల కోట్ల రూపాయలను కేటాయించారు. కేటాయించిన బడ్జెట్ ఈసారైనా లబ్ధిదారులకు చేరుతుందా అనే ప్రశ్నలు మెదులుకున్నాయి. కేటాయింపులకే పరిమితం కాకుండా లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చాలని ప్రజలు కోరుతున్నారు.

---

## 29న పోలీస్ సూపర్‌వైజర్ ట్రైనీల రాత పరీక్ష

- 23 నుంచి హాల్ టికెట్ల డౌన్ లోడ్ ప్రారంభం
- బోర్డు చైర్మన్ వీవీ శ్రీనివాసరావు ప్రకటన

హైదరాబాద్ (ప్రభాత గమనం): రాష్ట్ర పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో భర్తీ చేయనున్న 198 ట్రాఫిక్ సూపర్‌వైజర్ ట్రైనీ, మెకానికల్ సూపర్‌వైజర్ ట్రైనీల పోస్టులకు ఈ నెల 29న రాత పరీక్షలు నిర్వహించనున్నట్లు బోర్డు చైర్మన్ వీవీ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను అభ్యర్థులు ఈ నెల 23వ తేదీ ఉదయం 8 గంటల నుంచి 28వ తేదీ అర్ధరాత్రి 12 గంటల వరకు బోర్డు అధికారిక వెబ్‌సైట్ www.tgprb.in ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు.

### పరీక్షల వివరాలు

గతేడాది డిసెంబరు 25న విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం, ఈ రాత పరీక్షలు రెండు సెషన్లలో జరగనున్నాయి. మొదటి సెషన్ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, తిరిగి రెండో సెషన్ మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరుగుతుందని వెల్లడించారు.

### సహాయం కోసం హెల్ప్ లైన్:

హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేయడంలో అభ్యర్థులకు ఏవైనా ఇబ్బందులు తలెత్తితే support@tslprb.in కు ఈ–మెయిల్ చేయాలని లేదా పనిదినాల్లో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5.30 గంటల మధ్య 9391005006 నంబర్‌ను సంప్రదించాలని చైర్మన్ వివరించారు.

---

## ఆగమశాస్త్రానుసారం

# భద్రాద్రి ఆలయం అభివృద్ధి

- ఆలయ సహజత్వానికి భంగం కలగకుండా పనులు జరగాలి
- 2027 మార్చి నాటికి తొలి దశ పూర్తి కావాలి
- మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి ఉన్నత స్థాయి సమీక్ష



హైదరాబాద్ (ప్రభాత గమనం): భద్రాచలం శ్రీ సీతారామచంద్రమూర్తి ఆలయ అభివృద్ధి పనులను ఆలయ సహజత్వానికి భంగం కలగకుండా, పూర్తిగా ఆగమశాస్త్రానుసారం పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మొదటి దశ పనులను 2027 మార్చి చివరి నాటికి పూర్తి చేసేలా పక్కా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. శనివారం జూబ్లీహిల్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో భద్రాద్రి ఆలయ అభివృద్ధిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖలతో కలిసి సీఎం సమీక్ష నిర్వహించారు.

### మూడు దశల్లో అభివృద్ధి ప్రణాళిక

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మూడు దశల్లో ఆలయ అభివృద్ధి పనులను చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు. ఇప్పటి వరకు పూర్తయిన భూసేకరణకు అనుగుణంగా అధికారులు సిద్ధం చేసిన పలు డిజైన్లను ఆయన పరిశీలించి, వాటిపై పలు సూచనలు చేశారు. ముఖ్యంగా 2027లో జరిగే గోదావరి పుష్కరాల నాటికి పూర్తి చేయాల్సిన పనులను ముందుగా గుర్తించి, అంచనాలతో కూడిన తొలి దశ ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు.

### పుష్కరాల నాటికి ఘాట్ల నిర్మాణం

గోదావరి పుష్కరాల ప్రణాళికలకు అనుగుణంగా ఆలయ సమీపంలోని ఘాట్ల నిర్మాణం మరియు అభివృద్ధి ఉండాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తొలి దశ లక్ష్యం: 2027 మార్చి 31 నాటికి పనులు పూర్తి కావాలి. మలి దశ : పుష్కరాలు ముగిసిన అనంతరం మిగిలిన పనులను పూర్తి చేసేందుకు ఇప్పటి నుంచే అంచనాలు సిద్ధం చేయాలి. సమావేశంలో ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, బలరాం నాయక్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీలు శేషాద్రి, శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావుతో పాటు ఆలయ ఈవో, పూజారులు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## ఆరు గ్యారెంటీల అమలుకు
# అసెంబ్లీలో ప్రైవేట్ బిల్లు

- గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పించాలి
- అభయహస్తం ఫైల్ ఏమైందో చెప్పాలి
- ప్రజల హక్కుల కోసం పోరాడుతాం: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్ (ప్రభాత గమనం): తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పించడమే లక్ష్యంగా ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ సరికొత్త వ్యూహాన్ని ప్రకటించింది. వచ్చే శుక్రవారం అసెంబ్లీలో ఈ గ్యారెంటీలకు చట్టపరమైన రక్షణ కోరుతూ 'ప్రైవేట్ మెంబర్ బిల్లు'ను ప్రవేశపెట్టనున్నట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.

### అమలు కాని 'ఆరు' గ్యారెంటీలు


ఆరు గ్యారెంటీల్లో కనీసం 'అర' గ్యారెంటీ కూడా ఇప్పటివరకు క్షేత్రస్థాయిలో అమలు కాలేదని కేటీఆర్ విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలి సంతకం చేసిన 'అభయహస్తం' ఫైల్ కనిపించకుండా పోయిందని ఆయన ఆరోపించారు. "ప్రభుత్వానికి నిజంగా మహిళలు, రైతులు, విద్యార్థుల పట్ల చిత్తశుద్ధి ఉంటే, తాము ప్రవేశపెట్టే ప్రైవేట్ బిల్లుకు మద్దతు ఇవ్వాలి" అని ఆయన డిమాండ్ చేశారు. గతంలో ఎన్టీఆర్ హయాంలో కూడా ఇటువంటి ప్రైవేట్ బిల్లులు చట్టాలుగా మారిన చరిత్ర ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

### చట్టబద్ధతతోనే లబ్ధిదారులకు భరోసా

బీఆర్ఎస్ ప్రతిపాదించిన బిల్లు చట్టమైతే.. మహిళలకు నెలకు రూ. 2,500, రైతు భరోసా కింద రూ. 15,000, మరియు విద్యార్థులకు విద్యా భరోసా కార్డులు పొందడం ప్రజల హక్కుగా మారుతుందని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ బిల్లుకు తమ ప్రాంత ఎమ్మెల్యేలు మద్దతు ఇచ్చేలా ప్రజలు కూడా వారిపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు.

### నాలుగు కోట్ల మందికి టోపీ

అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే హామీలు అమలు చేస్తామన్న కాంగ్రెస్, ఇప్పటివరకు నాలుగు కోట్ల మంది ప్రజలకు టోపీ పెట్టిందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. గవర్నర్ ప్రసంగంలో చెప్పించినా, తీరా చూస్తే ఆరు గ్యారెంటీల దస్త్రమే మాయమైందని విమర్శించారు. కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలే కాబట్టి, సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టేందుకు స్పీకర్ అనుమతించాలని, అధికార పార్టీ కూడా దీనికి సహకరించాలని ఆయన కోరారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఈ ప్రైవేట్ బిల్లు రాజకీయంగా పెను దుమారం రేపే అవకాశం కనిపిస్తోంది.



## హుస్సేన్ నాయక్ కు ఎమ్మార్పీఎస్ పరామర్శ

కేసముద్రం మార్చి 20(ప్రభాత గమనం): జాతీయ ఎస్టీ కమీషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ తండ్రి లచ్చనాయక్ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో శనివారం నాడు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెపాక శంకర్, మండల అధ్యక్షుడు కొమ్ము నాగరాజు లు హుస్సేన్ ను పరామర్శించారు. లచ్చి నాయక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. లచ్చి నాయక్ మరణం ఆ కుటుంబానికి తీరని లోటని వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనో ధైర్యాన్ని కల్పించారు.

## స్పీకర్ తీర్పును క్వాష్ చేయండి

- ఎమ్మెల్యే దానంపై తక్షణమే అనర్హత వేటు వేయాలి
- హైకోర్టులో బీజేఎల్పీ నేత ఏలేటి పిటిషన్

ప్రభాత గమనం, హైదరాబాద్ : ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పార్టీ మారలేదని స్పీకర్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. స్పీకర్ నిర్ణయాన్ని తక్షణమే క్వాష్ చేయాలని ఏలేటి తన పిటిషన్‌లో కోరారు. ఈ పిటిషన్‌పై సోమవారం హైకోర్టు విచారణ జరపనుంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో దానం నాగేందర్ కాంగ్రెస్ తరఫున సికింద్రాబాద్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన విషయాన్ని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఒక పార్టీ గుర్తుపై ఎమ్మెల్యేగా గెలిచి, మరో పార్టీ తరఫున ఎంపీగా పోటీ చేయడం ఫిరాయింపు కిందికే వస్తుందని వివరించారు. నామినేషన్ పత్రాల ఆధారంగా దానంపై తక్షణమే అనర్హత వేటు వేయాలని కోరారు. పార్టీ మారిన తర్వాత కూడా ఎమ్మెల్యేగా పొందుతున్న జీతాన్ని, ఇతర భత్యాలను వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ఈ నెల 11న దానం నాగేందర్ పార్టీ మారినట్లు ఆధారాలు లేవని క్లీన్ చిట్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఏలేటి పిటిషన్‌పై హైకోర్టు వెలువరించే తీర్పు రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత కీలకం కానుంది.




# అల్లుడే హంతకుడు!

- అదనపు కట్నం వేధింపులే ఘాతుకానికి కారణం
- జంట హత్యల కేసును ఛేదించిన పోలీసులు

హనుమకొండ (ప్రభాతగమనం): కాజీపేట మండలం కడిపికొండలో ఈ నెల 18న జరిగిన రాజశేఖర్, రాజశ్రీల మృతి కేసులో సంచలన నిజాలు వెలుగులోకి వచ్చాయి. తొలుత ఆత్మహత్యగా భావించిన ఈ ఘటన, పోలీసుల లోతైన దర్యాప్తులో అత్యంత కిరాతకమైన జంట హత్యగా తేలింది. అదనపు కట్నం కోసం కక్కుర్తి పడిన అల్లుడే, పక్కా పథకం ప్రకారం మామను, భార్యను హతమార్చినట్లు పోలీసులు నిర్ధారించారు.

### పక్కా ప్లాన్ తోనే హత్య

కడిపికొండకు చెందిన రాజశేఖర్ (51), అతని కుమార్తె రాజశ్రీ (24) మార్చి 18 తెల్లవారుజామున తమ నివాసంలోనే సజీవ దహనమయ్యారు. రాజశ్రీకి 2023లో పొక్కుల ప్రవీణ్‌తో వివాహం జరిగింది. పెళ్లి సమయంలో రూ.3 లక్షల కట్నం ఇచ్చినప్పటికీ, ప్రవీణ్ అదనపు కట్నం కోసం రాజశ్రీని నిరంతరం వేధిస్తూ ఉండేవాడు. పిల్లల అన్నప్రాసన వేడుక కోసం రాజశ్రీ తన పుట్టింటికి వచ్చిన క్రమంలో ఈ ఘాతుకం జరిగింది. నిందితుడు ప్రవీణ్ మార్చి 18 తెల్లవారుజామున నిద్రిస్తున్న తన భార్య రాజశ్రీ, మామ రాజశేఖర్‌పై మొదట భౌతిక దాడికి పాల్పడ్డాడు. అనంతరం వారిపై డీజిల్ పోసి నిప్పంటించి కిరాతకంగా చంపేశాడు. ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు, వారు ఆత్మహత్య చేసుకున్నారంటూ స్వయంగా బంధువులకు ఫోన్ చేసి నమ్మించే ప్రయత్నం చేశాడు.

### పోలీసుల దర్యాప్తులో కీలక విషయాలు

సంఘటనా స్థలానికి చేరుకున్న మడికొండ పోలీసులు మృతదేహాలపై ఉన్న గాయాలను గుర్తించి అనుమానం వ్యక్తం చేశారు. మృతురాలి చెల్లెళ్లు తేజస్వి, మనోజ్ఞ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి విచారణ చేపట్టగా అసలు విషయం బయటపడింది. నిందితుడు ప్రవీణ్‌ను కడిపికొండ బ్రిడ్జి సమీపంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



## రాష్ట్ర బడ్జెట్ సామాన్యుల ఆశలను తుంచేసింది

- బీఆర్ఎస్ నేత వాంకుడోతు తరుణ్ నాయక్

కేసముద్రం మార్చి 21(ప్రభాత గమనం): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్య ప్రజల ఆశలను తుంచేసిందని టిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు వాంకుడు తరుణ్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం నాడు పత్రిక ప్రకటన విడుదల చేసి మాట్లాడారు.. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై విమర్శలు గుప్పించారు. ప్రస్తుత బడ్జెట్ పూర్తిగా దిశా హీనంగా, అసంపూర్ణంగా ఉందని అభివర్ణించారు. బడ్జెట్ లో విజన్, స్పష్టత, నిబద్ధత లేవని, ఇది వట్టి మాటలతో నిండిన బడ్జెట్ అని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే ఏ అంశం లేదని,ఈ బడ్జెట్ అసలు సామాన్య ప్రజలకు నమ్మకం కలిగించేలా లేదని అభిప్రాయపడ్డారు. ఈ బడ్జెట్ పేద ప్రజల ఆశలను తుంచేసిందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించిందని, ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకడుగు వేసిందని ఆరోపించారు. యువతకు ఉపాధి అవకాశాలపై ఎలాంటి ప్రణాళిక లేకపోవడం వల్ల వారి భవిష్యత్తు సంక్షోభంలో పడిందని వ్యాఖ్యానించారు. పాత పథకాలకు పేర్లు మార్చి కొత్తగా ప్రవేశపెట్టినట్లు చెప్పడం తప్ప,వాస్తవానికి కొత్తదనం ఏమీ లేదని విమర్శించారు. పరిపాలనలో తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలు భవిష్యత్తులో సమస్యలకు దారితీసే అవకాశం ఉందని తెలిపారు.ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని, దీనిపై ప్రజలే ముందుకు వచ్చి ప్రశ్నించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా తరుణ్ నాయక్ సూచించారు.

ఆదివారం
22.03.2026
www.prabhatagamanam.com
ప్రభాత గమనం
తెలుగు దినపత్రిక

# ఆశా వర్కర్లకు నెలకు రూ.18 వేలు ఇవ్వాలి

**- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు, సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్ సారధి రెడ్డి**



మహబూబాబాద్ మార్చి 21(ప్రభాత గమనం): ప్రభుత్వం హామీ ఇచ్చిన నేపథ్యంలో వెంటనే ఆశ వర్కర్లకు రూ. 18 వేల వేతనం వెంటనే అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్ సారధి రెడ్డి ఏఐ టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి 18వ వార్డు కౌన్సిలర్ రేషపల్లి నవీన్ డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమావేశం శనివారం నాడు రజిని అధ్యక్ష తన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన బి అజయ్ సారధి రెడ్డి , రేష పల్లి నవీన్ లు మాట్లాడుతూ..గత 12 రోజులుగా స మ్మె చేస్తున్న ఆశా వర్కర్లకు వెంటనే వేతనం పెంచాలన్నారు. ప్రభుత్వం సమ్మె చేసిన సందర్భంగా రూ. 18 వేల గౌరవ వేతనం ఇస్తామని చెప్పి నేడు ఇంతవరకు ఇవ్వలేదన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం ఆశా వర్కర్లను అన్ని విధాల ఉపయోగిం చుకుంటూ వారికి వేతనం ఇవ్వడంలో పూర్తిగా విఫ లమైందని అన్నారు. కరోనా కష్ట కాలంలో ఆశా వర్కర్ల పనితీరు అద్భుతమని కొనియాడారు. ప్రతి ఇల్లు తిరిగి జ్వరాలు ఏ సమస్యలు లేకుండా అన్ని పరీక్షలు చేస్తూ వారికి మందులు అందజేసి ఒక ప్రజలందరినీ చూసుకుంటున్న ఆశా వర్కర్లను ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందన్నారు. గర్భిణీ స్త్రీలను హాస్పిటల్కు తీసుకురావడం వారికి సరైనా మందులు ఇచ్చే విధంగా చూడడం అన్ని పనులు ఆశా వర్కర్లే చేస్తున్నారని వారు తెలిపారు. ఇప్పటి కైనా ప్రభుత్వం వారికి రూ. 18వేలు వేతనం వెంటనే ఇవ్వాలన్నారు. వారు చేస్తు న్న సమ్మె జీతాలు పెంచకుంటే కొనసాగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చ రించారు. కార్యక్రమంలో సరిత, మంద శంకర్, వెలుగు శ్రావణ్, ఉపేంద్ర, సుకన్య, మాధవి, చంద్రకళ, మమత, లక్ష్మి పాల్గొన్నారు.




## బేతోలులో ఘనంగా రంజాన్ వేడుకలు..

మహబూబాబాద్ మార్చి 21(ప్రభాత గమనం): ముస్లిం సమాజానికి అత్యంత పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా బేతోలులో పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపు కున్నారు. తెల్లవారుజామునే మసీదులకు వెళ్లిన భక్తులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అల్లాహ్ కృపను కోరుకున్నారు. పండుగ సందర్భంగా చిన్నారుల నుంచి పెద్దల వరకు కొత్త దుస్తులు ధరించి ఆనందంగా కనిపించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఒకరికొకరు "ఈద్ ముబారక్" చెప్పుకుంటూ సంతోషాన్ని పంచుకున్నారు. ప్రతి ఇంటా ఆనంద వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా సేమియా పాయసం వంటి ప్రత్యేక వంటకాలను సిద్ధం చేసి, బంధుమిత్రులకు పంచిపెట్టారు. సంప్రదాయ వంటకాలతో అతిథులను ఆతిథ్యపూర్వకంగా ఆహ్వానించి, స్నేహభావాన్ని మరింత బలపరిచారు. అలాగే ఈ ప్రత్యేకమైన రోజునే తమ పెళ్లి రోజు కావడం మరింత ఆనందంగా ఉందని ఖాదర్ బాబా తెలిపారు. పండుగతో పాటు కుటుంబ వేడుక కలిసి రావడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు.

## భార్య మృతిని తట్టుకోలేక ఎస్సై సూసైడ్

హైదరాబాద్ మార్చి 21(ప్రభాత గమనం): కరీంనగర్ జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. టూటౌన్ ఎస్సై చంద్రశేఖర్ యాదవ్ జమ్మికుంట మండలం సీతంపేటలోని అత్తగారింట్లో బలవన్మరణానికి పాల్పడ్డారు. రెండు రోజుల క్రితమే ఆయన భార్య దివ్య కడుపునొప్పి భరించలేక గన్నేరు పప్పు తిని ఆత్మహత్య చేసుకోగా, మనస్తాపానికి గురైన ఎస్సై సైతం ప్రాణాలు తీసుకున్నారు. వరుస మరణాలతో ఇద్దరు చిన్న పిల్లలు అనాథలయ్యారు. మృతదేహాన్ని జమ్మికుంట ఆసుపత్రికి తరలించారు.





## వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన బనిశెట్టి విజయ వెంకటేష్

కేసముద్రం మార్చి 21(ప్రభాత గమనం): రాజ్యసభ సభ్యునిగా ఇటీవలె ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బని శెట్టి విజయ వెంకటేష్ దంపతులు హైదరాబాద్ లో శనివారం నాడు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సత్కరించారు. మరెన్నో పదవులు చేపట్టి ప్రజలకు మున్ముందు సేవలు చేయాలని కాంక్షించారు.కేసముద్రం మండలాన్ని మరింత అభివృద్ధి పరచాలని కోరారు.ఈ కార్యక్రమంలో లోకేష్ అక్షర,ప్రతిష్ఠిత పటేల్ పాల్గొన్నారు.

## భారీగా తగ్గుతున్న బంగారం ధరలు

హైదరాబాద్ మార్చి 21(ప్రభాత గమనం):

**24 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై తగ్గిన రూ.13,320.**

**22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై తగ్గిన రూ.12,160.**

**తాజాగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,48,900.**

**తాజాగా 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,36,540.**



## జాటోత్ లచ్చా నాయక్ కు పలువురి నివాళి

కేసముద్రం మార్చి 21(ప్రభాత గమనం): జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ తండ్రి లచ్చా నాయక్ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో విషయం తెలుసుకున్న రంగాపురం గ్రామ నాయకులు శనివారం హుస్సేన్ నాయక్ ను పరామర్శించారు. లచ్చా నాయక్ మరణం ఈ కుటుంబానికి తీరనిలోటని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హుస్సేన్ నాయక్ కు మనోధైర్యం కల్పించి లచ్చా నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు కందునూరి మహేష్ గౌడ్, గ్రామ నాయకులు ధరావత్ హర్య, బొట్టు రమేష్, మలోత్ జనార్దన్, భూక్య వీరన్న, జాటోత్ నరేష్, భూక్య భవసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న చిలువేరు సమ్మయ్య గౌడ్



కేసముద్రం మార్చి 21(ప్రభాత గమనం): కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలోని మజీద్ లో శుక్రవారం రాత్రి నిర్వ హించిన ఇఫ్తార్ విందులో సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పండ్లు స్వీట్లు అందజేసి విందు భోజనం చేశారు. పండుగలు మత సామరస్యానికి ప్రతీకగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సునీత కుమారస్వామి, వార్డు సభ్యులు తండా సంపత్, పలుస పద్మ వెంకన్న,కంచ రాజ్ కుమార్, బోనగిరి జ్యోతి,జెనిగల అనిల్, నూకల వెంకటే శ్వర్లు, నలకుర్తి ఉప్పలయ్య, పందిరి రాజు, మహమ్మద్ అమిరుద్దీన్, పర్వేజ్ ఆలం, షబ్బీర్, రియాజ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

Published and Owned by Pitta Sreekanth at .H NO 1-7-883/6/101 VIVEKANANDA COLONY HUNTER ROAD HANUMAKONDA, WARANGAL URBAN, TELANGANA, 506001 Editor. P. Ravichandra